


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

మంగళవారం 24 సెప్టెంబర్ 2024

# పెండింగ్ లేకుండా రైతులందరికీ

## రుణాలు ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

### బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.: రుణమాఫీ జరిగిన రైతులందరికీ కొత్త రుణాలు అందజేయాలని, రుణాల మంజూరులో జాప్యం చేయడం సరికాదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో జిల్లాలోని బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రుణమాఫీ లో లబ్ధి పొందిన రైతులందరికీ కొత్త రుణాలు వెంటనే మంజూరు చేయాలన్నారు. రుణ మంజూరులో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంట వెంటనే రైతులకు రుణాల అందజేయాలన్నారు. రుణమాఫీలో లబ్ధి పొందిన రైతులకు ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా కొత్త రుణాలు



ఇవ్వాలన్నారు. రుణమాఫీకి, పెన్షన్లు, కు క్రాప్ లోనుకు ముడి పెట్టకుండా కొత్త రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఇప్పటివరకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 98 245 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, వీరిలో 73 514 మంది రైతులు కొత్త రుణాలు ఇవ్వడం జరిగింది అన్నారు. రుణమాఫీ పొందిన వారిలో ఇప్పటివరకు 75% మందికి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, డి సి ఓ కిరణ్ కుమార్. వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాలనీలో గంజాయి పట్టివేత

### ఇద్దరు మహిళలను అరెస్టు చేసిన పోలీసులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించి ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. సిఐ ఏ.గంగాధర్ ఆధ్వర్యంలో వారిని విచారించగా 10 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా దొడ్డి దారిన డబ్బు సంపాదించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మహిళలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. క్లూస్ టీం రంగంలోకి దిగి విచారణ జరుపుతున్నారు. బొల్లారంలో మత్తు పదార్థాల క్రయవిక్రయాలు జోరుగా సాగుతుండడంపై పోలీసులు ప్రత్యేక నిగా పెట్టారు. కార్యక్రమంలో ఎస్ ఐ దశరథ్ క్లూస్ టీం సభ్యులు చిట్టిబాబు, నరేష్ కానిస్టేబుళు నాగేశ్వరరావు, ప్రవీణ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి బీరువా బహుకరణ..!



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన అంగన్వాడీ కేంద్రానికి జీతయ్య దంపతులు బీజేఆర్ ఫౌండేషన్ తరపున స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీరువా బహుకరించారు. సోమవారం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల టీచర్ తులసికి దాతలు బీరువాను, స్టీల్ ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా టీచర్ తులసి దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాజ్ గోపాల్, స్థానికులు చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా...

### ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలి

- ప్రజలందరికీ సమాన న్యాయం , సామరస్యం చాలా అవసరం కలెక్టర్.
- రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ప్రకారం దేశంలో ఎవరైనా ఇష్టానుసారంగా జీవించి,ఇష్టమైన ఏ వృత్తినైనా చేపట్టవచ్చు కలెక్టర్.
- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి.
- రాజ్యాంగం పొందుపరిచిన హక్కులను కాల రాస్తే చట్ట వ్యతిరేక పనులకు పూనుకుంటే సహించేది లేదు.
- కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకం ఎస్పీ ఉదయ్ కుమార్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ మనోరాబాదు మండలం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, తూప్రాన్ ఆర్డిఓ జై చంద్రారెడ్డి, సంబంధిత ఇతర శాఖల అధికారులు ప్రజలు హాజరయ్యారు. సోమవారం మనోహరాబాద్ మండలం గౌతాజిగూడ గ్రామంలో కుల బహిష్కరణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలందరూ సమానం అనే భావనతో కలిసికట్టుగా ఉండాలని గ్రామంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం కలిగించే వారికి తప్పక శిక్ష పడుతుందని , మనమందరం రాజ్యాంగబద్ధంగా కట్టుబడి ఉండాలని ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి శిక్ష పడితే ఆ కుటుంబం ఎంతో బాధను అనుభవిస్తుందని వీటన్నిటిని గుర్తించుకోవాలన్నారు.

గ్రామంలో ఎస్సీ కులముకు చెందిన వృత్తి డప్పు కొట్టలేదని కుల బహిష్కరణ చేసి వస్తువులు ఇవ్వకుండా

త్రాగునీరు, రేషన్ కిరాణా, మనసు విప్పి మాట్లాడటం ఇటువంటి విషయాలు జరుగుతున్నాయని ప్రభుత్వపరంగా ఎస్సీ ఎస్టీ చట్టంపై సత్వరం ప్రజలకు అవగాహన కల్పించి సామరస్యంగా అన్ని చక్కబడే ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని పరిస్థితులు చక్కదిద్దే ఏర్పాటులలో అన్ని సమపాలలో అందుతున్నాయని ప్రజల నుండి తెలుసుకున్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పగడ్బందీగా చర్య తీసుకుంటామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకంగా చూపబడుతుందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

# శాఖాహారంతో శరీరం పదిలం

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం మాసలేదార్ ప్యూర్ వెజ్ రెస్టారెంట్ ను హిమాయత్ నగర్ లో ప్రారంభించి మాట్లాడారు. శాఖాహారం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని.. ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు జైనిక్ , సుమన్, రాకేష్ లు మాట్లాడుతూ.. హైదరాబాదులో మొట్టమొదటి బ్రాంచ్ హిమాయత్ నగర్ లో ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. బెంగళూరు, వైజాగ్, చెన్నై, తదితర ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయని.. వినియోదారులను దృష్టిలో పెట్టుకొని రుచికరమైన శాఖాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ కో పార్టనర్స్ హరీష్, అన్వేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### సీఐటీయూ డిమాండ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో బాలానగర్ రోడ్ లో కార్మికులతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బ్లాక్ డే సందర్భంగా ప్లే కార్డులు పట్టుకోని నిరసన చేసారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు బిఎన్ సుదర్శన్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ లు పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మికులను తుంగలోకి తొక్కి, యాజమాన్యాలు దోచుకునే విధంగా చట్టాలను చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు , చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల గొంతు కొస్తున్నది అని ప్రశ్నించారు. కార్మికులను యాజమాన్యాలు వారికి నచ్చినప్పుడు కార్మికులను తొలిగించేలా చట్టం చేయడం అంటేనే కేంద్ర బీజేపీ కీ కార్మికుల పై ఉన్న ప్రేమ కనిపిస్తుంది అని అన్నారు. కార్మికుల జీవితాలను చీకట్లో జీవించేలా తెస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని సీఐటీయూ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది. కార్మికులకు కనీస వేతనాలు 26,000రూ ఇవ్వాలని ఎన్నో సంవత్సరాల నుండి కార్మిక వర్గం పోరాటాలు చేస్తున్న పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడతో పోతుంది అని అన్నారు. తప్పకుండా కార్మికులు, ప్రజలు తప్పకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కీ బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో అమిత్ , కార్యదర్శి మల్లేశ్, కార్మికులు లక్ష్మి, నవణిత, సుగుణ, సబితా వినోద్ తదితరులు పాల్గొన్నారు

## అత్యుత్తమ ప్రపంచ పరిశోధకుడిగా గీతం ఫార్మసీ అధ్యాపకుడికి గుర్తింపు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీని ప్రపంచంలోని అత్యుత్తమ, పత్రాలను ప్రచురించిన రెండు శాతం పరిశోధకులలో ఒకరిగా స్టాన్ ఫోర్డ్-ఎల్సీవర్ (2024) గుర్తించి, దాని రికార్డులలో స్థానం కల్పించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఫార్మసీ, ఆరోగ్య పరిరక్షణ రంగంలో డాక్టర్ బప్పాదిత్య చూపిన గణనీయమైన ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్ఛార్జి వీసీ) ప్రొఫెసర్ వై గౌతమరావు, గీతం-హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ సర్మ తదితరులు డాక్టర్ బప్పాదిత్య ను అభినందించినట్టు తెలియజేశారు. తమ తోటి అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఆయన ప్రస్తానం, అంకితభావం, అద్భుత పనితీరును వారు బహుదా ప్రశంసించారన్నారు. విజయం డాక్టర్ బప్పాదిత్య కెరీర్ లో ఒక మైలురాయిగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో ఆయన పరిశోధన ప్రపంచ ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు.

## సందేశాత్మకంగా 'సత్యహరిశ్చంద్ర' పద్యనాటకం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,సంగీత నాటక అకాడమీ వారి సౌజన్యంతో శ్రీపూర్ణేశ్వర నాట్య మండలి ఆధ్వర్యంలో సత్యహరిశ్చంద్ర పౌరాణిక పద్యనాటకం ను ప్రదర్శించారు. భారత్ వికాస్‌పరిషత్(కూకట్‌పల్లి) లో ఈ ప్రదర్శన ఆద్యంతం సమ్మోహనంగా సాగింది. ప్రేక్షకులను ఆకట్టుకుంది.జీ.సుదర్శన్, కే.శివప్రసాద్(హరిశ్చంద్రుడు), బి. నారాయణస్వామి(నక్షత్రకుడు),ఎస్.వీరమణి(చంద్రమతి),డి.జయరాం(కాలకౌసికుడు) చక్కటి అభినయంతో ప్రేక్షకులను రంజింపచేసారు.మంచి పద్యనాటకం చూసామనే సంతృప్తి ప్రేక్షకులు వ్యక్తం చేసారు.పొత్తూరు వెంకటసుబ్బారావు, మొవ్వ దేవనాథసూచి,కటారి సత్యనారాయణ, ,తోటసత్యనారాయణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కే.శివప్రసాద్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.సత్యహరిశ్చంద్ర పద్యనాటకం సందేశాత్మకంగా ఉందని అతిథులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పారిశుద్ధ్య సిబ్బంది కుటుంబాలను ఆదుకోవాలి



### ప్రజావాణిలో డీసీని కోరిన సీఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ

చందానగర్,మేజర్ న్యూస్ : వయస్సు పైబడిన రీత్యా పదవి విరమణ పొందిన పారిశుద్ధ్య సిబ్బంది స్థానంలో వారి కుటుంబాలకే అవకాశం ఇవ్వాలని శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ కోరారు..ఈ సందర్భంగా సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీకి సీఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ వినతి పత్రం అందజేశారు.కరోనా వంటి విపత్కరపరిస్థితుల్లో తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహించారని కొంగరి కృష్ణ వినతి తెలిపారు.పారిశుద్ధ్య సిబ్బంది రిటైర్మెంట్ అయిన తర్వాత పరిస్థితి అధ్వానంగా తయారయిందని కనీసం పెన్షన్స్ సౌకర్యం కూడా లేదని అన్నారు.కాగా పదవి విరమణ పొందిన పారిశుద్ధ్య సిబ్బంది స్థానంలో ఉద్యోగం వారి కుటుంబ సభ్యులకే ఉద్యోగ అవకాశం కల్పించాలని కొంగరి కృష్ణ డీసీ కి ఇచ్చిన వినతిలో కోరారు.

## స్వయం ఉపాధికి యువత ముందుకు రావడం హర్షించ దగ్గ విషయం

### మాగంటి గోపీనాథ్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్.తమ తమ అభిరుచుల మేరకు యువత వ్యాపారాలు ప్రారభిస్తు స్వయం ఉపాధికి ముందుకు రావడం ఎంతో హర్షించ దగ్గ విషయం అని గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పీఆర్‌నగర్‌కు చెందిన ఇద్దరు యువకులు మహ్మద్ మతినుద్దీన్ మరియు మంజిత్ కుమార్ ఆద్వర్యంలో నెక్సెస్ సానిటేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుపై ఎర్రగడ్డలో ఏర్పాటు చేసిన షోరూమును సోమవారం మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మార్కెటుకు అనుగూణంగా ఆలోచన చేసి పరిసరాల బస్తీలు, కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎర్రగడ్డలో ప్రారంభించడం భాగుందని తెలుపుతూ మతినుద్దీన్, మంజిత్ కుమార్‌ను అభినంధించారు. ఈ మేరకు నిర్వహాకులు మాగంటి గోపీనాథ్‌ను ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి ,పార్టీ హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్ 2 బస్తీ అధ్యక్షులు ఘని, నేతలు జావిద్, చోటు, షరీఫ్ ,అహ్మద్, యువకుల కుటుంబ సభ్యులు యండి. మొహినుద్దీన్, అఖిల్, ఖాజా హుస్సైన్, యండి.అఫీజ్, నితేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీడి చరణ్ జిత్ గౌడ్ జన్మదిన వేడుక



మౌలాలి,మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీడి.చరణ్ జిత్ గౌడ్ తన జన్మదిన వేడుకను పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు, మిత్రులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాత మల్కాజిగిరిలోని తన నివాసానికి వెళ్ల గజమాల, శాలువాతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారందరూ ఎంతో అభిమానంతో తెచ్చిన కేక్ లను ఆయన కట్ చేసి,వారికి తినిపించి తన పుట్టినరోజు వేడుకను అట్టహాసంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన, మౌలాలికి విచ్చేసిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి ఆయనకు కేక్ తినిపించి, శాలువాతో సన్మానించి బర్త్ డే గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా చరణ్ జిత్ గౌడ్ మాట్లాడు తూ.. తనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృాతజ్ఞతలు తెలిపారు



# తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

- సనాతన ధర్మాన్ని నాశనం చేసే కుట్రలను భగ్నం చేయాలి
- హిందూ సమాజ పరిరక్షణకు యువత కంకణ బద్దులు కావాలి
- ఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ధార్మిక సంఘాల సమావేశంలో ప్రతినిధుల డిమాండ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో వివిధ ధార్మిక సంఘాల ప్రతినిదులు సమావేశమై తిరుమల తిరుపతి దేవస్థానం వారి లడ్డూ ప్రసాదంలో అనేక అపవిత్ర పదార్థాలు కలపబడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా, సనాతన ధర్మాన్ని సమూలంగా నాశనం చేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని అట్టి కుట్రలను భగ్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆధ్యాత్మిక వేత్తలు, ధార్మిక సంఘాల ప్రతినిధులు ముక్త కంఠంతో అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వారి భక్తులకు ప్రసాద విషయంలో, కైంకర్యాల విషయంలో ప్రస్తుత పాలక మండలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయంగా ఆగమశాస్త్రాల విధుల ప్రకారం జరుగుతాయని అభ్యంతర పదార్థాలేవి లేని విధంగా నివేదనలు ఉంటాయని భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ అపచారాలకు పాల్పడిన అన్ని శక్తులకు తగిన రీతిన శిక్షించాలని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలను వ్యతిరేకించడానికి యావత హందూ సమాజం కంకణ బద్దులు కావాలని ఈ సందర్భంగా ప్రతినిదులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ మంగపతిరావు, పెళ్లూరి సత్యనారాయణమూర్తి, ఎం. బాలసుబ్రమణ్యం, సిహెచ్. దుర్గాప్రసాద్, ఇతర సంఘాల నుండి ఎస్. సీతారామశర్మ, ఎం.తాతయ్య, సిహెచ్. శ్రీనివాస్, వి. రాంబాబు, పి. రవి, ప్రముఖ న్యాయవాది వి. సూర్యప్రకాష్, హిందూ పరిరక్షకులు, శ్రీ గణేష్ దేవాలయ సేవా సమితి తరపున పి.వి.కె సోమయాజులు, ప్రముఖ ఆద్యాత్మిక వేత్త డాక్టర్ సిరిపురపు అప్పారావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, రవి శర్మ, సిహెచ్. రామక్రిష్ణ, కేవి శేషాచలపతి, సిహెచ్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థలోని సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వ ప్రతినిధి, మాజీ మంత్రిని కలిసిన లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలోని న్యాయవ్యవస్థలో జరుగుతున్నటువంటి అవకతవకలను నిర్మూలించి గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రతినిధి, మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ, నేషనల్ న్యాయవాది సమత సమితి అధ్యక్షులు, సీనియర్ హై కోర్టు న్యాయవాది పద్మారావు లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, చౌటుప్పల్ బార్ అస్సియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హై కోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, పిపిలు, ఎపిపిలు, స్టాండింగ్ కౌన్సిల్స్ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యలలో ముఖ్యంగా ప్రభుత్వం నియమించే ఏజిపిలు, జిపిలు, స్టాండింగ్ కౌన్సిల్స్, పిపిలు, ఏపిపి లలో సామాజిక న్యాయాన్ని పాటించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు న్యాయవ్యవస్థలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. క్యాడర్ పిపిలను ట్రాన్స్‌ఫర్ విషయంలో లోకల్ నాన్ లోకల్ నిబంధనలు పాటించి పిపి అందరికి సమాన న్యాయాన్ని చేకూర్చాలని, ట్రాన్స్‌ఫర్‌లలో జరిగే అవకతవకలను నిర్మూలించాలన్నారు. జార్ఖండ్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టంలో న్యాయవాదులకు ఆరోగ్య భీమా, ఫించన్, జూనియర్ న్యాయవాదులకు 5 వేల రూపాయల ఉపకార వేతనం తెలంగాణ ప్రభుత్వం ఇవ్వాలని, న్యాయవాదులకు రక్షణ చట్టాలను ఏర్పాటుచేసి చట్టబద్ధత కల్పించి వృత్తి పరమైన బద్రతను కల్పించాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన వివేక్ వెంకటస్వామి ఈ విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నర్రి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మహాలింగప్ప, వినోద్‌కుమార్, గంగాదేవి రవీందర్, బీరయ్య, సామాజిక వేదిక నాయకులు శ్రీరామ్, యం. చంద్రశేఖర్, రామ ప్రతిజ్ఞ చారి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పాఠశాల భవనాలు - కొత్తవి నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు విజ్ఞప్తి

**విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యం : కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ :ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన పాఠశాల తరగతి గదుల్లో విద్యాబోధన చేయకూడదని, చదువుతో పాటు పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, శిథిలావస్థలో వున్న పాఠశాల భవనాల పునర్నిర్మానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రంగారెడ్డి నగర్ 127డివిజన్ లోని గిరినగర్ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన పాఠశాల భవనం కోసం మొరపెట్టుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిందని, పాఠశాల గదులు శిథిలావస్థకు చేరాయని, ఏ క్షణంలో అయిన కూలిపోయే ప్రమాదం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు కూన శ్రీశైలం గౌడ్ కి వివరించారు. గత పదేళ్ల నుండి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పాఠశాల పై కప్పు నుండి నీరు కారుతుందని, చిన్నపాటి వర్షాలకు కూడా వర్షపు నీరు తరగతి గదుల్లోకి వచ్చి చేరుతున్నాయని తెలిపారు. పాఠశాల ప్రాంగణమంత నీటితో, గదులంతా బురదతో నిండిపోతుందని అన్నారు. దాంతో పిల్లలు కింద పడి గాయాల పాలవుతున్నారని, వర్షపు నీటిలో ఎక్కువసేపు ఉండటం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రాణాలు అరి చేతుల్లో పెట్టుకొని విద్య బోధన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ ఈ సమస్యపై ఎంఈఓ తో మాట్లాడి త్వరితగతిన నూతన భవనం నిర్మాణం అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ ప్రకాష్, రిటైర్డ్ హెచ్ఎం అఫ్జల్, పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల, మోతే శ్రీనివాస్, సాయి కుమారి, వసుంధర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు





మౌలాలి, మేజర్ న్యూస్: మాజీమంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు ఆదివారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర నేత నందికంటి శ్రీధర్ సహకారంతో తాము అందరం కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో ఘోరంగా విఫలమైందని, దీంతో ప్రజలలో వెల్లు వెత్తుతున్న వ్యతిరేకతను తాము కేటీఆర్ కు వివరించామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ,వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమించాలని కేటీఆర్ తమకు సూచించారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ నిలదీయాలని, ప్రజలతో ఏకమై పోరాడాలని తమకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు. కేటీఆర్ ను కలిసిన వారిలో సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, వంశీ ముదిరాజ్, మదన్ తదితరులు ఉన్నారు

## జానకి నగర్ పార్క్ టూల్ రూమ్‌లో ఫ్లోరింగ్ వేయించాలని ఎమ్మెల్యేకు వినతి



ఆల్వాలమేజర్ న్యూస్, : ఆల్వాల్ సర్కిల్ 134, డివిజన్ లోని పార్కు లో ఉన్న టూల్ రూమ్ లో ఫ్లోరింగ్ వేయించాలని మల్కాజ్గిరి ఎమ్ ఎల్ ఎ., మర్రి రాజా శేఖర్ రెడ్డి ని ఆయన క్యాంపు కార్యక్రమంలో కలసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్ ఎల్ ఎ., బల్దీయా డి. ఈ. తో మాట్లాడి వెంటనే పార్క్ రూంలో ఫోల్లరింగ్ వేయించేందుకు చర్యలు తీసుకువాలని సూచించారు. వినతిపత్రం పత్రం అందించిన వారిలో లెఫ్టినెంట్ కల్ నల్ మోహన్ రావు, వెంకట్ రావు, శ్రీనివాస్ లు ఉన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సిఎం సహాయ నిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరమారం మేజర్ న్యూస్ : పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ఒక వరం లాంటిదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద అన్నారు. 125 - గాజులరామారం డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన యు. సోమిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చలించి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 1,10,000 రూపాయలను మంజూరు చేయించగా సోమవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అద్వకేట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ డైరీలో భారీగా అవకతవకలకు పాల్పడ్డ చైర్మన్

- లీటర్ పాలపై 16 రూపాయలు దోపిడి
- నష్టపోయిన పాల రైతులకు పరిహారం చెల్లించాలి
- వెంటనే ఉన్న పాలకవర్గాన్ని రద్దు చేయాలి
- మూడు రోజుల నుండి కేంద్రంలో నిలిచిపోయిన పాలు





కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వ విజయ్ డైరీ ఫామ్ ను అభివృద్ధి దిశలో ముందుకు నడిపించారు కానీ ప్రైవేటు డైరీలను నమ్ముకుంటే మోసాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ డైరీ నమ్ముకుంటే అంతకు రెట్టింపుగా రైతులను మోసం చేస్తున్నారని గ్రామ పాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత నాలుగు సంవత్సరాల నుండి విజయ డైరీ చైర్మన్ గా మరుమాముల రామచంద్రం డైరీ ని నడిపిస్తూ భారీ అవకతవకలకు పాల్పడ్డట్లు గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలతో సహా డైరీలో చేస్తున్న అవకతవకలను సంబంధిత మండల సూపర్వైజర్ సుమన్ దృష్టికి తీసుకువెళ్లారు ఇందులో రైతులకు జరుగుతున్న పాల విషయంలో ఒక లీటర్ పై రెండు యూనిట్ల తేడా రావడంతో వారు ఇతర మిషన్లను సంప్రదించారు కొన్ని రోజుల నుండి ఈ విధంగా జరగడంతో అనుమానం వ్యక్తం చేస్తూ అదే పాలను ఇతర డైరీలలో వెన్న శాతం తీయగా బం దారం విజయ డైరీలో 5.5 వెన్న శాతం రాగా ఇతర డైరీలో 7.3 వెన్న శాతం వచ్చినట్లు తెలిపారు ఒక రైతు 1 లీటర్ పైన 16 రూపాయలు నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు మూడు రోజుల పాటు ఇదేవిధంగా రావడంతో ఆగ్రహించిన రైతులు సోమవారం డైరీ చైర్మన్ రామచంద్రం ను వివరణ కోరగా అతను నిర్లక్ష్య సమాధానంతో ఏం చేసుకుంటారో చేసుకోండి నా ఇష్టం వచ్చినట్లు మేము మేము నడిపించుకుంటామని రైతులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంతో రైతులందరూ ఆగ్రహానికి గురయ్యారు చైర్మన్ పై సంబంధిత అధికారులు వెంటనే చర్య తీసుకొని రైతులకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరారు అదేవిధంగా గత మూడు రోజుల నుండి పాలు తీసుకుపోయేవారు లేక కేంద్రంలోని నిలిచిపోయాయి అట్టి పాడు పాడైపోవడంతో ఆ భారం ని కూడా రైతులపై పడే అవకాశం ఉందని దీనికి ఎవరు బాధ్యులు వహిస్తారని రైతులు నిర్వహించారు ఈ విషయాన్ని విజయ డైరీ సూపర్వైజర్ సుమన్ కు రైతులు ఫోన్ ద్వారా విజయ డైరీ లో జరిగిన పూర్తి సమాచారం తెలపడంతో వారు గ్రామానికి వచ్చి సమస్యపై ఇరువురి సమస్యలు విన్న అనంతరం చైర్మన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇలాంటి తప్పులు జరగకుండా సరి చేసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు రైతులు ఇప్పటివరకు జరిగిన నష్టాన్ని వారు చెల్లించి తీరాలని సూపర్వైజర్ సుమన్ దృష్టికి తీసుకువెళ్లగా వారు మాకు ఎలాంటి సంబంధం లేదని అది మీరు మాట్లాడుకోవాల్సింది తప్ప మేము ఏం చేయలేమని వారు వెళ్ళిపోయారు అనంతరం రైతులందరూ ఏకధాటిగా చైర్మన్ మాకు జరిగిన నష్టాన్ని చెల్లించే వరకు వదిలేది లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఒక్క లీటర్ పై రెండు యూనిట్లు తేడా రావడంతో ఒక రైతు లీటర్కు 16 రూపాయలు నష్టపోతున్నామని దీని ప్రకారము నెలకు 6000 నుండి 7వేల రూపాయల వరకు నష్టపోతున్నామని వారిపై మండిపడ్డారు ఇట్టి నష్టాన్ని కచ్చితంగా చెల్లించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు నిన్న చేత మిషన్ చైర్మన్ రామచంద్రం సహకారంతో అందులో పని చేస్తున్న వారు రెండు యూనిట్లు సెట్ చేశారని రైతులు పేర్కొన్నారు దీనివల్ల రైతులకు భారీగా నష్టం వాటిల్లిందని వారు అన్నారు నిన్న శాతం తీయడంలో అందులో పని చేస్తున్న కొందరు వారికి అనుగుణంలో ఉన్న కొందరికి మాత్రం ఒక రకంగా డబ్బులు చెల్లిస్తూ వారిని సంతృప్తి పరుస్తున్నారు మిగతా అమాయక రైతులందరినీ మోసం చేయడానికి భారీగా అవకతవకలకు పాల్పడుతూ నెలకు లక్షల రూపాయలు పాల్పడుతున్నట్లు రైతులు పేర్కొన్నారు వీరిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరగాలని లేదు పక్షంలో సిద్దిపేట విజయ డైరీ కార్యాలయం ముందు రైతులతో జిల్లా వ్యాప్తంగా పాల్గొని భారతీయ కిసాన్ సాంగ్ సహకారంతో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విజయ డైరీ సిబ్బంది గ్రామ పాల రైతులు యువకులు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలతును కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీమార్గం రాజమార్గం.
- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి.
- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము.
- రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే.
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది..

**సిపి అనురాధ**




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 28 న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సిపి అనురాధ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని అన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# రక్త దానం చేసిన పోలీసులు

**కరుణాకర్, సుమన్**





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అత్యవసర సమయంలో రక్త దానం చేసి కానిస్టేబుళ్లు కరుణాకర్, సుమన్ మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాలలోకి వెళితే చిన్నకోడూర్ గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఏ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న తొగుట కానిస్టేబుల్ సుమన్ వెంటనే స్పందించి సిద్దిపేట ఎస్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. దౌల్తాబాద్ మండలానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందించి చేర్యాల కానిస్టేబుల్ కరుణాకర్ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సంవత్సరం ఈరోజు వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలిసి 158 మంది రక్తదానం చేయడం జరిగింది.

# పారిశుధ్య పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : చింతల్ చెరువు కట్ట మరియు కరీంనగర్ రోడ్డు వైపున సమస్యలు ఉన్నాయని మెర్గు మాధవ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులతో కలిసి కమిషనర్ అశ్రిత్ కుమార్ సోమవారం రోజున పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట పైన ఉన్నటువంటి పిచ్చి మొక్కలు, చీదు డ్రోజర్ సహాయంతో తొలగించాలని అధికారులను ఆదేశించారు. కట్ట పైన పడిపోయి ఉన్నటువంటి రైలింగ్ ని సరిచేయాలని ఏఇ ని ఆదేశించారు. చెరువు కట్టపై చిన్న మొక్కలు , పూల మొక్కలను లేదంటే ఈత వనాలను నాటాలని సిబ్బందిని ఆదేశించారు. బతుకమ్మ పండగ రానున్న దృష్ట్యా కట్టపై మరమ్మత్తులు,పారిశుద్ధ్య పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు.

# మొక్కలు నాటడం మన బాధ్యత

**బొల్లారం మున్సిపల్ చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి.సోమవారం 11వ వార్డు బీరప్ప బస్తీలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి కాలనీలో మొక్కలు నాటి నీరు పోశారు. కమిషనర్ మంగతాయారు అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... పారిశ్రామికవాడలో మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అనారోగ్యానికి కారణమైన ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

- కోమాలో వెంటిలేటర్ పై బాధిత మహిళ
- విచారణకు రాని ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు
- ప్రథమ చికిత్స కేంద్రం సీజ్ కు ఆదేశాలు జారీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ



కొండపాక మేజర్ న్యూస్ : మిడిమిడి జ్ఞానంతో వచ్చీరాని వైద్యంతో ఓ మహిళకు ఇంజక్షన్లు ఇచ్చి ఆమె కోమాలోకి వెళ్లేలా చేసిన ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సోమవారం వైద్యాధికారులు సీజ్ చేశారు. జిల్లా వైద్యాధికారి ఆనంద్ ఆదేశాల తో కొండపాక మండల వైద్యాధికారి శ్రీధర్, డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ సభ్యులతో కలిసి దుద్దెడలోని శ్రీ సాయి చరణ్ ప్రథమ చికిత్సలయం ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ... ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తేలు మహేశ్వరికి ఇంజక్షన్లు ఇచ్చి ఆమె అనారోగ్యానికి కారణమైనట్టుగా వచ్చిన ఫిర్యాదుతో ప్రాథమిక విచారణ నిర్వహించామని తెలిపారు. అయితే ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు ను విచారణకు రావాల్సిందిగా ఆదేశించగా ఇప్పటివరకు విచారణకు రాలేదని తెలిపారు. డి.ఎం అండ్ హెచ్ . ఓ ఆదేశాల మేరకు దుద్దెడ గ్రామంలో ఆంజనేయులు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. బాధిత మహిళ ప్రస్తుతం కోమాలో ఉన్నదని, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్. ఈ. ఓ రమణ, డిస్టిక్ రిజిస్ట్రేషన్ అథారిటీ మెంబర్స్ రాజు, అనిల్ ఉన్నారు.

# మానసిక వికాసానికి క్రీడలు దోహదం

## ఎంఈఓ దేశి రెడ్డి



మేజర్ న్యూస్,నంగునూర్:- పాఠశాల స్థాయిలో ఇస్తున్న క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని ఎంఈఓ దేశిరెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి పాఠశాల క్రీడలను సోమవారం మగ్ధు%శీ%పూర్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమన్నారు. గెలుపు ఓటములు సహజంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో ఆటలాడాలన్నారు. క్రీడలు క్రమశిక్షణను అలవాటు చేస్తుందన్నారు. మానసిక స్థైర్యం పెంచేందుకు మండల స్థాయి క్రీడలు ఎంతో ఉపయోగపడే అని చెప్పారు. నర్మెట్ట ఉన్నత పాఠశాలలో23న వాలీబాల్ పోటీలు, నంగునూరు ఉన్నత పాఠశాలలో 24న కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మగ్ధు%శీ%పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్, ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్,ఎం రమేశ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనురాధ,ఫిజికల్ డైరెక్టర్లు రాజమౌళి, లలిత భవాని, జ్యోతి, భాగ్యలక్ష్మి,శారదా, నరేష్ రాజు రమేష్,సిఆర్పిలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పరిశ్రమలో యదేచ్ఛగా చెట్ల నరికివేత

## పర్యావరణానికి హాని అంటూ స్థానికుల ఆగ్రహం
## బాధ్యులపై చర్యలకు డిమాండ్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమ దర్జాగా ఇష్టారీతిన చెట్లను నరికి వేస్తుండడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం మొక్కలను నాటి వృక్షాలుగా సంరక్షిస్తుంటే మరోవైపు వాటిని నరికేస్తూ పర్యావరణానికి ముప్పు తీసుకొచ్చే విధంగా పరిశ్రమ యజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మండిపడుతున్నారు. సర్వే నంబర్ 172, ప్లాట్ నెంబర్ 125లో చాముండా మార్కెటింగ్ పరిశ్రమ యజమాన్యం హరితహార లక్ష్యాలకు తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యాన్ని నియంత్రించేలా పరిశ్రమలో వృక్షాలుగా మారిన చెట్లను నరికి వేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యాజమాన్యం తమ పని తాము కాని చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం, పి సి బి అధికారులు ఖాళీ ప్రదేశాలు రోడ్ల ప్రక్కన విరివిగా మొక్కలు నాటాలని అవగాహన కల్పిస్తున్న అందుకు విరుద్ధంగా యజమాన్యాలు ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్లను నరికి వేయడంపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జూనియర్ లెక్చర సంఘం కార్యవర్గ సభ్యునిగా మల్లేశం




రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా గూడూరు మల్లేశం ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్న ఆయనను కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ...లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తమపై నమ్మకంతో ఎందుకు ఉన్న ప్రతి ఒక్కరికి ఎంతో రుణపడి ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హిమజ్యోతి లెక్చరర్లు బాల ప్రకాష్, బాబురావు బాలా గౌడ్ సురేందర్ రెడ్డి,, అశోక్ గౌడ్, మస్తాన్, శ్రీశైలం, ఆంజనేయులు ,యాదగిరి, సురేష్ గౌడ్, శ్రీదేవి మంగ కళాశాల సిబ్బంది ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి




అల్లాదుర్గం, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని, అల్లాదుర్గం తహశీల్దార్ మల్లయ్య అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు రవాణా ఖర్చుతో పాటు శ్రమ భారం తగ్గించేందుకే తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:00 వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. తొలి రోజు భూ సమస్యలపై మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ సందీప్, సర్వేయర్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు బాలకిషన్, బలరాం, నరసింహారెడ్డి, సదానందం, సాయిలు, బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ ఐషిక రవీంద్ర భారతిలో ఆకట్టుకున్న నాట్యం

## ప్రశంసించిన పట్టణ ప్రజలు



అందోల్ మేజర్ న్యూస్ : చిన్నారి ఐషిక నాట్యం అందరిని ఆక ట్టుకుంది. భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి నిర్వహించిన గురు వందనం డాన్స్ ప్రోగ్రాం ఆదివారం రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన సిరిమువ్వ ఆర్ట్ అకా డమీ నాచే విద్యాని కేతన్ నాట్యాచార్య సు. దీర్ బాబు శిష్య బృందం నిర్వహించిన ప్రోగ్రాంలో బొగుడమీది అనిల్ అరుణ దంపతుల గారాలపట్టి నాలుగవ తరగతి చదువుతున్న ఐషిక నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఐషిక నాట్యం చేస్తున్నంతసేవు సమావే శంలో పాల్గొన్న ఔత్సాయిక ప్రేక్షకులు హర్షద్వానాలతో చప్పట్లు మ్రోగించారు. జోగిపేట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది అనిల్ బాబు కూతురు ఐశికను పట్టణమంతా ప్రశాంసించింది.

సంగారెడ్డి జిల్లా వార్తలు, వార్త తప్పకుండా పెట్టాలి

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్



మునిపల్లి, మేజర్ న్యూస్ : మునిపల్లి మండలం మండలంలోని ఆయా గ్రామాల గృహ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో రూ. 500లు గ్యాస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గృహ లక్ష్మి పథకం ద్వారా నిరుపేద కుటుంబాల్ని వెలుగులు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరుపున ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి నందన్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లోడి సతీష్ సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు డివైడర్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాదం పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కమాన్ నుండి రూ. 1 కోటి రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే రోడ్డు డివైడర్ ( విభాగిని) ఏర్పాటు కై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ దృాఎష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేసేందుకు వీలుగా రోడ్డు మధ్యలో డివైడర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డివైడర్ ను నిర్మించాలని, డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిచాలని సూచించారు. వివేకానంద నగర్ కాలనీ లో ట్రాఫిక్ రద్దీ దృాఎష్ట్యా ,ట్రాఫిక్ ను నియంత్రించడానికి రోడ్డు డివైడర్ ఎంతగానో తోడ్పడుతుంది అని అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు,ఉద్యోగులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అన్నారు.వారి ని దృాఎష్టి లో పెట్టుకొని డివైడర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ గోవర్ధన్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, దేవినేని ప్రసాద్ ,రామచందర్, వురెందర్ రెడ్డి, ప్రసాద్, జలందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం పది లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలి

## కేవీపీఎస్ కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్



మియాపూర్,మేజర్ న్యూస్ : కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం పది లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కారత్ అన్నారు.సోమవారం చందానగర్ పీజేఆర్ పార్కులో కేవీపీఎస్ విస్తృాఎత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మస్కు ప్రకాష్ కరత్ మాట్లాడుతూ కేవీపీఎస్ ఈ సమాజంలో జరుగుతున్న కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు.కేవీపీఎస్ పోరాట ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్మశాన వాటికల జీవో వచ్చిందన్నారు. ఈ రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలి డిమాండ్ చేశారు. కులాంతర వివాహాల చట్టం తీసుకురావాలని అన్నారు. ఈ రాష్ట్రంలో అనేక రకాలుగా కులం దురహంకార హత్యలు దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల దూరహంకర దాడులు జరువుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం రక్షణ కల్పించాలని దానికి ఒక చట్టం చేయాలని అన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సత్యం, ప్రధాన కార్యదర్శిగా ఎం. శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డా.రాజు. సి.రాజు, సహాయ కార్యదర్శిగా ఎం.శ్రీని వాస్, నరేష్, కమిటీ సభ్యులుగా శాంతయ్య, సునీత, నరసింహ, నరేష్, స్వామి, వెంకటేశులను నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ యాదయ్య ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు కొంగరి కృాఎష్ణ, సునీత ,శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సతీష్ కత్తులకు అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అమెరికా అధ్యక్ష కార్యాలయం నుంచి ప్రెసిడెంట్స్ లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును తొలిసారిగా ప్రఖ్యాత క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ సతీష్ కత్తుల అనే తెలుగువాడికి దక్కింది. ఆదివారం రాత్ర వాషింగ్టన్లో లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డును అమెరికా అధ్యక్షులు ప్రెసిడెంట్ జో బైడెన్ జూనియర్ పేరుతో సర్టిఫికెట్ను, ప్రతిష్టాత్మకమైన గోల్డ్మెడల్ను వాషింగ్టన్ సెనెట్ బిల్డింగ్లో సెనెటర్ జోయ్ మంచిన్ డాక్టర్ సతీష్ కత్తులకు అందించారు. యూఎస్ ఇండియా ఎస్ఎంఇ అధ్యక్షులు ఎలీషా వులివార్తి అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్టైం అఛీవ్మెంట్ అవార్డుకు డాక్టర్ సతీష్ కత్తుల పేరును ప్రతిపాదించారు. ఆమెరికాను ఆరోగ్యవంతమైన దేశంగా మలిచే బృాఎహత్తర కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కత్తుల క్యాన్సర్ వైద్యనిపుణులుగా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నం దుకు ఈ అవార్డుకు ఎంపిక చేసి బహుకరించారు. డాక్టర్ సతీష్ కత్తుల తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు. 29 సంవత్సరాలుగా ఆయన అమెరికాలో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ ( ఆపి)కి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రెసిడెంట్స్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డును తాను అందుకోవడం చాలాసంతోషంగా వుందన్నారు. తెలుగువారు ప్రపంచంలో ఎవ్వరికీ తీసిపోరని, ముఖ్యంగా వైద్యరంగంలో భారతదేశంలో ప్రపంచస్థాయి వైద్యనిపుణులు ఎందరో వున్నారని, ఈ అవార్డు తెలుగుజాతి వైద్యనైపుణ్యానికి అంకితం చేస్తున్నానని అన్నారు.

# లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోంచెట్ స్క్వేర్స్‌గా గిన్నిస్ రికార్డు

## గిన్నిస్ బుక్ అఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్న గాదిరాజు సునంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరబాద్ బాచుపల్లికి పట్టణానికి చెందిన గాదిరాజు సునంద ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నానికి చెందిన మహిళా మనోవికాస్ క్రాఫ్ట్స్ అండ్ క్రియేషన్స్ ఆధ్వరంలో ఏటా నిర్వహించే క్రౌచెట్స్ తయారీలో గిన్నిస్ బుక్ అఫ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. గతేడాది ఈ సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ నుంచి ఈ సంవత్సరం ఆగష్టు వరకు మొత్తం 450 మంది అన్ని వయసుల చిన్నారులు, యువతులు, మహిళలు, వృాఎద్ధులతో కలిసి అతి తక్కువ సమయంలో 58,112 క్రోచెట్ స్క్వేర్స్ మహిళలు ధరించే నూలు వస్త్రంను తయారు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృాఎష్టించారు. సోమవారం నగరంలో వెంకోజీపాలెం చందన మోహనరావు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 58,112 క్రోచెట్ స్క్వేర్సన్ను ప్రదర్శించారు. వాటిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ దంగారికర్ పరిశీలించి 'లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోంచెట్ స్క్వేర్స్ 'గా గిన్నిస్ రికార్డును ధృాఎవీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిన్నిస్ రికార్డు కోసం సాధారణంగా 20 వేల క్రోచెట్ స్క్వేర్స్ తయారు చేయాల్సి ఉండగా 58,112 తయారు చేసి, అతిపెద్ద ప్రదర్శనను ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారని మహిళా మనో వికాస్ బృాఎందాన్ని ఆయన



ప్రశంసించారు. వీటిని స్వెట్టర్స్, షాల్స్ తయారు చేసి నిరుపేదలు, ఆనాథలకు ఉచితంగా పంపిణీ చేస్తారు. అనంతరం గాదిరాజు సునంద మాట్లాడుతూ తనకు వ్యక్తిగతంగా 2వ సారి గిన్నిస్ వరల్డ్ రికార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# గోరక్షణ-భూ రక్షణ-పర్యావరణ రక్షణకోసం గోరక్ష మహా పాదయాత్ర

## బాలకృష్ణ గురుస్వామి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః గోరక్షణ-భూ రక్షణ-పర్యావరణ రక్షణకోసం గోరక్ష మహా పాదయాత్రను తలపెట్టినట్లు అఖిల భారత గో సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి పేర్కొన్నారు. బషీర్‌బాగ్‌లోని అమ్మవారి దేవాలయంలో ప్రత్యేకంగా ఆయన పూలు నిర్వహించి,పుంగనూరు ఆవుతోకల్సి హిమాయత్‌నగర్‌లోని టి.టి.డి. ఆలయంవరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు తలపెట్టిన ఈ మహా పాదయాత్రను ఈనెల 27వ తేదినుంచి జమ్ము కాశ్మీర్‌లోని శ్రీశంకరాచార్య ఆలయంలో హోమంతో ప్రారంభం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. 14 రాష్ట్రాల మీదుగా ఆరు నెలలపాటు 4,900 కి.మీ. పాదయాత్ర కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.గోవుతోపాటు పాదయాత్ర నిర్వహించి,గోవుల రక్షణ,పర్యావరణానికి కలిగే లాభాలను వివరిస్తూ,ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. కేంద్ర ప్రభతువ గోవును జాతియ ప్రాణిగా ప్రకటిస్తే,గోహత్యలు ఆగిపోతాయని,కేంద్రంపై వత్తిడి తీసుకువస్తామన్నారు. లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ప్రసంగిస్తూ దేశంలో గో హత్యలు పెరిగిపోవడం ఎంతో బాధకరమని,పాలకులు గోరక్షణకోసం కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటిస్తే,దేశం పాడి పంటలతో అభివృద్ధి చెందుతుందన్నారు.



మౌలాలి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్, గాంధీ నగర్ ల లోని గణపతి మండపాలను ఆదివారం రాత్ర తెలంగాణా రాష్ట్ర ఎంబీసీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నేత నందికంటి శ్రీధర్ దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజకు హజరైన ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాగ్యానంద్ రావు, వంశీ ముదిరాజ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్ లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.





కాప్రా,మేజర్ న్యూస్..జిహెచ్ ఎంసి కార్పోరేటర్ల స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీతో కలిసి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీయోగి అధిత్యనాథ్ ను మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్పోరేటర్లు లక్నో నగర మున్సిపల్ కమీషనర్ తో కలిసి నగరంలో చేపట్టిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు అమలు తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర జిహెచ్ ఎంసీ కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# అసమానతను పాటించడం చట్ట విరుద్ధం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ - గౌతోజిగూడ ను సందర్శించిన అధికారులు



తూప్రాన్ : మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకమని, మానవ హక్కులను కాల రాయడం సహించరాన్ని నేరమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మనోరాబాదు మండలం గౌతజిగూడ గ్రామంలో ఇటీవల జరిగిన సాంఘిక బహిష్కరణ ఘటనపై గ్రామస్తులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, తూప్రాన్ ఆర్డివో జయ చంద్రారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రజలందరూ సమానం అనే భావనతో కలిసికట్టుగా ఉండాలని గ్రామంలో ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని గ్రామస్తులకు సూచించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులకు భంగం కలిగించే వారికి శిక్ష తప్పదన్నారు. గ్రామంలో జరిగినటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పగడ్బందీగా చర్య తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకమని, ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగీతం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేసినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ధన్యవాదాలు తెలిపిన రాయికోడ్ మండల కాంగ్రెస్ నాయకులు అందోల్ నియోజక వర్గం రాయికోడ్ మండల్ సింగీతం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి కి 2.45 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈసందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయికోడ్ మండల సింగీతం గ్రామంలో పి హెచ్ సి ఏర్పాటు చేయడం వల్ల చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అందుబాటులో హాస్పిటల్ నిరుపేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అంజయ్య రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సిములు,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, విఠల్,శ్రీను, రఫిక్,వీరేశం, బాలయ్య,మోగులయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు : మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా,



గజ్వేల్ మేజర్ న్యూస్ :- స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జాలిగామ బైపాస్ రోడ్ లో సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సిరాజమౌళి గుప్తా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళు,కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెద్దారం వేయద్దని ,వేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చెట్ల వల్ల మనకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరం చెట్లను నాటి వాటిని కాపాడుకోవాలని సూచించారు. మానవాళికి చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బబ్బూ రి రజిత గౌడ్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నంగునూరు విజయలక్ష్మి సత్యనారాయణ, షరీఫ ఉమర్, ఇస్మాయిల్, మున్సిపల్ ఏ.ఈ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, మెప్మా అధికారి సరిత, నాయకులు, ఆర్పీలు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం తాహా సిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి



కొల్చారం మేజర్ న్యూస్. బీ మెదక్ జిల్లా కొల్చారం మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో గఫ్ ర్ మీ యా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. భూ సమస్యలపై తహసిల్దార్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లకుండా మండల కేంద్రంలో నే పరిష్కారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అభివృద్ధిపై అసత్య ప్రచారం మానుకోవాలి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : అభివృద్ధిపై అసత్య ప్రచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మానుకోవాలని మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ ఎం. శివకుమార్ సహకారంతో జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కొనింటి మానిక్ రావు ఆదేశాల మేరకు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధిపై ప్రజలకు తెలుసని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అభివృద్ధి పనులను కూడ చేయడం జరిగిందని, అప్పుడు చేయలేని బిఆర్ఎస్ ప్రభుత్వం మేమే కాంగ్రెస్ పార్టీ చేసిందని అసత్య ప్రచారాలు చేయడం మంచిది కాదని, ప్రజలు అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్ అండ్ బికి సంబంధించి రూ. 28.15కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ రూ. 26 కోట్లు, బిటి రోడ్డు పనులకు రూ. 52 కోట్లు, 2022 సంవత్సరంలోనే మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అసత్య ప్రచారాలు మానుకొని జహీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధిపై ద్రుష్టి సారించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మశ్చేందర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

ఘనంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్ చెరు మేజర్ న్యూస్: క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 68వ స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడోత్సవాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాడి తప్పిన పారిశుధ్యం



కుల్చారం మేజర్ న్యూస్ : కొల్చారం మండలం హెడ్ క్వార్టర్ లో గాడి తప్పిన పారిశుధ్యం గత కొన్ని రోజుల క్రితమే కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం వీధుల్లో తిరిగి వెళ్లడం జరిగింది కానీ కొల్చారం లో పారిశుధ్యం పట్ల ఎవరు పట్టించుకోలేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నది అసలే గ్రామ పంచాయతీలో సర్పంచులు పదవి కాలం ముగియడంతో గ్రామంలోని సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావట్లేదు కొల్చారం ఎస్సీకాలనీలో మహేష్ అనే యువకుడు పారిశుధ్యం పట్ల విసుకు చెంది తన సొంత కష్టంతో పారిశుధ్యని తొలగించడం జరిగింది చుట్టుపక్కల ఇళ్లల్లో చిన్నచిన్న పిల్లలు ఆడుకుంటూ ఉంటారు దోమలు క్రిమి కీటకాలు పట్ల భయానికి గురైన మహేష్ తానే సొంతంగా పిచ్చి మొక్కలను పొదల్ని తొలగించడం జరిగింది.